క్లుప్తంగా

జాతీయ సేవారత్న అవార్డు అందుకున్న సతీశ్



అవార్డు అందుకుంటున్న సతీశ్

మంథని: మంథనికి చెందిన సంఘ సేవకుడు, దివ్యాంగ హక్కుల సంఘం నాయకులు ఇను ముల సతీశ్ ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జాతీయ సేవారత్న అవార్డు అందుకున్నారు. సేవారత్న నేషనల్ అవార్డు 2024 సంవత్సరానికి గాను అవార్డు సెలక్షన్ కమిటీ చైర్మన్, బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ, పెద్దపల్లి మాజీ ఎంపీ చెలిమల సుగుణకుమారి, సింగరేణి సంస్థ జీఎం.శ్రీలలిత్ చేతుల మీదుగా అవార్డు పత్రాన్ని, షీల్డ్ అందుకున్నారు. బహుజన రైటర్స్ 7వ కాన్ఫరెన్స్ సందర్భంగా సేవారత్న నేషనల్ అవార్డు అందించారు. కార్యక్రమంలో మంథని కాంగ్రెస్ నాయకులు ఉప్పట్ల శ్రీనివాస్, యేలిషెట్టి అనిత, లోకె రాము, మంథని మున్సిపల్ కౌన్సిలర్లు సీపతి బానయ్య, కుర్ర లింగయ్య, మాజీ సైనికులు శ్రీమామిడాల సంతోష్‌రెడ్డి, హైదరాబాద్ వీఎస్‌టీ కార్మిక సంఘం నాయకులు, మున్నూరుకాపు సంఘం నాయకులు ఉన్నారు.

పోచమ్మ బోనాలు

పాలకుర్తి: మండలంలోని బసంత్‌నగర్‌లో యాదవసంఘం ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మతల్లికి బోనాలు సమర్పించారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ తల్లి ఆలయంలో ఇటీవల విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం నిర్వహించారు. అమ్మవారికి యాదవ కులస్తులు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి మొక్కులు చెల్లించారు. యాదవ సంఘం పెద్దలు పర్శవేని శ్రీనివాస్, ఆవుల లక్ష్మయ్య, అట్ల శ్రీనివాస్, తువ్వ సతీశ్, ఆవుల మల్లేశ్, బోయిని మల్లయ్య, లక్ష్మీనర్సయ్య, బొంగోని శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేడు ప్రజాపాలన సేవా కేంద్రం ప్రారంభం

రామగిరి: మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు ఎంపీడీవో శైలజారాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఆరు గ్యారంటీల హామీల అమలులో భాగంగా ఎవరైనా లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోకపోయినా, దరఖాస్తు చేసుకున్నవారికి పథకాలు అందకపోయినా.. ప్రజాపాలన సేవా కేంద్రంలో పరిశీలించి దరఖాస్తుదారుడి వివరాలు నమోదు చేస్తారని అధికారులు పేర్కొన్నారు.

నేడు ఫ్యాషన్ డిజైనింగ్ కోచింగ్ సెంటర్ ప్రారంభం

జూలపల్లి: గ్రామీణ మహిళలకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా సోమవారం మండల కేంద్రంలో అడ్వాన్స్‌డ్ ఫ్యాషన్ డిజైనింగ్‌లో శిక్షణ ఇచ్చేందుకు జూలపల్లిలో కేంద్రం ప్రారంభించ డానికి జిల్లా అధికారులు వస్తున్నట్లు ఇన్‌చార్జి ఏపీవో సుధాకర్ తెలిపారు. మండల కేంద్రంలోని గోల్డెన్ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాబార్డు ఏజీఎం జయప్రకాశ్, డీఆర్‌డీవో స్పందన, ఎంపీపీ రమాదేవి, ఎంపీడీవో పద్మజ, ఎస్‌జీవో, సీఈవో మహిళా సంఘాల సభ్యులు హాజరై తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.

జిల్లాకు శ్రీపాదరావు పేరు పెట్టాలి

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి జిల్లా పేరును శ్రీపాదరావు జిల్లాగా మార్చాలని మాదిగశక్తి వ్యవస్థాపక అధ్యక్షుడు బొంకూరి సురేందర్ సన్నీ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం శ్రీపాదరావు జయంతిని అధికారికంగా నిర్వహించడం సంతోషకరమన్నారు. జిల్లాకు చెందిన శ్రీపాదరావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు స్పీకర్‌గా వన్నె తెచ్చారని కొనియాడారు. జిల్లాను శ్రీపాదరావు జిల్లాగా మార్చాలంటూ సీఎం రేవంత్‌రెడ్డిని కలుస్తామని పేర్కొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం



సన్మానిస్తున్న ప్రైవేటు టీచర్స్ ఫోరం నాయకులు

ధర్మారం: తెలంగాణ గురుకుల నియామకాల్లో ఎంపికైన ప్రైవేటు ఉపాధ్యాయులను స్థానిక సాందీపని పాఠశాల ఆవరణలో ఆదివారం ప్రైవేటు టీచర్స్ ఫోరం అధ్యక్షుడు కేవీఆర్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఉద్యోగాలకు ఎంపికైన సుచిత్ర, మహిపాల్, మహేశ్, భవానీసింగ్‌ను పాఠశాల చైర్మన్ పుస్కూరి రామారావు అభినందించారు. టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆవుల రాజేశ్‌యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌ఎస్ మూర్తి, మండల ప్రధాన కార్యదర్శి కోల శ్రీనివాస్, నాయకులు రాజేందర్, రాజశేఖర్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

విజయవంతంగా పల్స్ పోలియో



పెద్దపల్లిరూరల్: పోలియో చుక్కల పంపిణీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు



కోల్‌సిటీ: పోలియో చుక్కలు వేస్తున్న మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్



సుల్తానాబాద్‌లో పోలియో చుక్కల పంపిణీ



రామగుండం రైల్వేస్టేషన్‌లో..



పాలకుర్తి: చుక్కలు వేస్తున్న జెడ్పీటీసీ సంధ్యారాణి

పెద్దపల్లిరూరల్: భావిభారత పౌరుల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయించాలని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. జిల్లా కేంద్రంలోని మాతా, శిశు ఆసుపత్రిలో ఆదివారం పల్స్‌పోలియో కేంద్రాన్ని ప్రారంభించి చిన్నారులకు చుక్కల మందు వేశారు. జిల్లాలో 381 పోలియో కేంద్రాలను ఏర్పాటు చేశామని జిల్లా వైద్యాధికారి ప్రమోద్‌కుమార్ అన్నారు.

రామగిరి: మండలంలోని బుధవారంపేట గ్రామంలో ఆదివారం పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ఎంపీపీ ఆరెల్లి దేవక్క ప్రారంభించారు. ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేశారు.

సుల్తానాబాద్: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మి పిల్లలకు పోలియో చుక్కలు వేశారు.

కోల్‌సిటీ: గోదావరిఖని బస్‌స్టాండ్‌లో చిన్నారులకు కమిషనర్ సీహెచ్.శ్రీకాంత్, డిప్యూటీ డీఎంహెచ్‌వో కృపాబాయి పోలియో చుక్కలు వేశారు.

జ్యోతినగర్: రామగుండం కార్పొరేషన్‌లోని రెండో డివిజన్ ఇందిరమ్మకాలనీ, న్యూపీకే రామయ్యకాలనీలో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.

మంథని: మంథని ఆర్టీసీ బస్టాండ్, మండలంలోని గద్దలపల్లి పీహెచ్‌సీ కేంద్రంలో చుక్కలు వేశారు.

రామగుండం: రామగుండం రైల్వేస్టేషన్‌లో ఆదివారం పోలియో శిబిరం ఏర్పాటు చేశారు.

పాలకుర్తి: పుట్నూర్ పీహెచ్‌సీలో జెడ్పీటీసీ కందుల సంధ్యారాణి పోలియో చుక్కలు వేశారు.

ముత్తారం: మండలంలోని 14 గ్రామ పంచాయతీలో 12బూత్‌లలో పోలియో చుక్కలు వేశారు.

ధర్మారం: మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సుష్మిత ఆధ్వర్యంలో పల్స్‌పోలియో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని గర్రెపల్లి గ్రామంలో పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఎంపీపీ బాలాజీరావు ప్రారంభించారు.

కమాన్‌పూర్: కమాన్‌పూర్ పీహెచ్‌సీ పరిధిలో 1731మంది పిల్లలకు చుక్కలు వేశారు.

ఎలిగేడు: మండలంలో 1650 మందికి చుక్కలు వేసినట్లు వైద్యాధికారి నిస్సీక్రిస్టీనా వెల్లడించారు.

జూలపల్లి: మండల కేంద్రంలో ఎంపీపీ రమాదేవి చిన్నారులకు చుక్కల మందు వేసి ప్రారంభించారు.

ఓదెల: మండలంలోని ఓదెల, కొలనూర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల పరిధిలో చుక్కలు వేశారు.

ఫెర్టిలైజర్‌సిటీ: పాలకుర్తి మండలం ఎల్కలపల్లి, గుంటూరుపల్లి గ్రామపంచాయతీలో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని వివిధ గ్రామాల్లో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

సుల్తానాబాద్‌రూరల్: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు తనవంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. సుల్తానాబాద్ మండలం భూపతిపూర్‌లో వేంకటేశ్వరస్వామి దేవాలయానికి వెళ్లే దారిలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ రూ.10లక్షలతో సీసీరోడ్డు పనులకు ఆదివారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ఆ దిశగానే ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఎంపీడీవో దివ్యదర్శన్, మాజీ సర్పంచ్‌లు జమున, బల్మూరి వెంకటరమణ, తిరుపతి, నాయకులు ప్రకాశ్‌రావు, దామోదర్, సతీశ్, పులి వెంకటేశం, బక్కయ్య, కార్యదర్శి మానస పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుపై ఏసీపీ విచారణ



విచారణ చేస్తున్న ఏసీపీ కృష్ణయాదవ్

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని వెన్నంపల్లిలో ఆదివారం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుపై ఏసీపీ జి.కృష్ణయాదవ్ విచారణ నిర్వహించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఈర్ల అజయ్ బైక్‌పై ఫిబ్రవరి 15న కాల్వశ్రీరాంపూర్ నుంచి వెన్నంపల్లికి వెళ్తుండగా బైక్ అదుపు తప్పి అదే గ్రామానికి చెందిన కారుపాకల శ్రీకాంత్‌కు చెందిన ఆటోపై పడిపోయాడు. దీంతో శ్రీకాంత్ ఆగ్రహించి అజయ్‌ను కులంపేరుతో దూషించాడు. అనంతరం శ్రీకాంత్ అదే గ్రామానికి చెందిన నూనె మల్లేశంతో కలిసి అజయ్‌పై దాడి చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు విచారణ చేసినట్లు ఎస్సై ఓంకార్ యాదవ్ పేర్కొన్నారు.

నాగుల మల్లికార్జునస్వామి ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు



మాట్లాడుతున్న చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ 19వ డివిజన్ న్యూమారేడుపాక గ్రామంలోని శ్రీనాగుల మల్లికార్జున, రాజరాజేశ్వరస్వామి ఆలయంలో 6వ తేదీ నుంచి 8 వరకు మహాశివ రాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు వెంకటరమణ శర్మ, ఆలయ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆలయ ఆవరణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 6న శ్రీనాగుల మల్లికార్జున స్వామి, రాజరాజేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాలను ఉదయం 8 గంటలకు గోదావరి నదిలో జలాభిషేకం నిర్వహించనున్నట్లు తెలిపారు. శుక్రవారం మహాశివరాత్రి సందర్భంగా ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు స్వామివారికి అభిషేకాలు నిర్వహిస్తారు. బిల్వార్చన ప్రత్యేక పూజలు చేసి శివపార్వతుల కల్యాణం ఘనంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. రాత్రి 12 గంటలకు లింగోద్భవ సమయంలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు ఉంటాయన్నారు.

అసంపూర్తిగా కమ్యూనిటీహాల్ భవనం



కమాన్‌పూర్: మండలంలోని గుండారం రైతువేదిక వద్ద ప్రభుత్వ భూమిలో గతేడాది నిర్మించతపెట్టిన కమ్యూనిటీహాల్ భవన నిర్మాణం నిధుల కొరతతో అసంపూర్తి పనులతో నిలిచిపోయింది. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో జెడ్పీచైర్మన్ పుట్ట మధు భవన నిర్మాణానికి సుమారు రూ.32లక్షల నిధులు మంజూరు చేయించారు. కాగా పనులు చేపట్టినా.. నిధులు సరిపోకపోవడంతో భవన నిర్మాణం అసంపూర్తిగానే నిలిచిపోయి పశువులకు నిలయంగా మారింది. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

రహదారిపై మట్టి కుప్పలు



రోడ్డుపై ప్రమాదకరంగా ఉన్న మట్టి కుప్పలు

కమాన్‌పూర్: మంథని–పెద్దపల్లి ప్రధాన రహదారి సబ్బితం–గుండారం గ్రామాల మధ్య రహదారిపై ఉన్న మట్టికుప్పలు ప్రమాదకరంగా ఉన్నాయి. రహదారికి ఇరువైపులా ఉన్న విద్యుత్ స్తంభాలను ఇటీవల తొలగించి నూతన స్తంభాలను ఏర్పాటు చేసే సమయంలో అండర్ గ్రౌండ్‌లో ఉన్న ఓ ప్రయివేటు కంపెనీకి చెందిన ఆప్టికల్ ఫైబర్ కేబుల్ తెగిపోయింది. తెగిపోయిన ఆప్టికల్ కేబుల్‌ను మరమ్మతు చేయడానికి కంపెనీ వారు వచ్చి జేసీబీతో మట్టిని తొలగించి రహదారిపై పోశారు. దీంతో రహదారిపై వెళ్లే వాహనదారులకు ఇబ్బందిగ ఉండడమే కాకుండా ప్రమాదాలకు నిలయంగా మట్టి కుప్పలున్నాయి. చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

‘నమో యువసంకల్ప్’ను విజయవంతం చేద్దాం



సమావేశంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు

పెద్దపల్లిరూరల్: ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలో చేపట్టిన వికసిత భారత్ కార్యక్రమంలో భాగంగా దేశాన్ని విశ్వగురువుగా తీర్చిదిద్దే లక్ష్యంలో యువత భాగస్వాములు కావాలని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బద్రి దేవేందర్, ప్రధాన కార్యదర్శి శివంగారి సతీశ్ అన్నారు. పెద్దపల్లిలో ఆదివారం ఏర్పాటు చేసిన ‘నమో యువసంకల్ప్’ సమావేశంలో వారు మాట్లాడారు. పీఎం నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఫలాలను యువతకు చేరేలా చైతన్యపర్చాలని వారు పేర్కొన్నారు. బీజేవైఎం నాయకులు పల్లె ప్రాంతాల్లోని యువతతో మమేకమై నమో యువసంకల్ప్ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. నాయకులు రాజు, సుమంత్, నరేశ్, అభి, సతీశ్, మంథని కృష్ణ, రాజు, సంతోష్, ఉప్పు కిరణ్, వినోద్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ భూముల్లో పాగా

- వందలాది ఎకరాల్లో యథేచ్ఛగా సాగుకు సన్నద్ధం
- పట్టించుకోని రెవెన్యూ అధికారులు



సాగుకు సిద్ధం చేసిన ప్రభుత్వ భూమి

రామగుండం: వందలాది ఎకరాల ప్రభుత్వ భూమి ప్రజలకు ఫలహారంగా మారిన వైనం అంతర్గాం మండల పరిధిలోని విసంపేట గ్రామ శివారులో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. విసంపేట గ్రామ శివారులోని 363, 369 సర్వే నెంబర్లలోని వందలాది ఎకరాలు పొట్యాల, విసంపేట, మద్దిర్యాల గ్రామానికి చెందిన పలువురు యథేచ్ఛగా కబ్జాలకు పాల్పడుతున్నారు. అంతేకాకుండా సాగుకు సన్నద్ధం చేసుకుంటున్న విషయం మండలంలో చర్చనీయాంశంగా మారినప్పటికీ రెవెన్యూ యంత్రాంగం స్పందించడం లేదు. ఇప్పటికే సుమారు రెండు వందల మంది రైతులు తమకు నచ్చిన ప్రాంతాన్ని ఎంపిక చేసుకొని సదరు భూమిని సాగుకు యోగ్యంగా తీర్చిదిద్దుకునే పనిలో నిమగ్నం అయ్యారు. అయితే గ్రామ శివారులోని తుమ్మ సముద్రం దిగువ ప్రాంతం వరకు దుక్కులతో సిద్ధం చేసుకోవడం గమనార్హం. కాగా ఈ విషయమై అంతర్గాం మండల తహసీల్దార్ వనగంటి రామ్మోహన్‌రావును వివరణ కోరేందుకు ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు. దీనిపై రెవెన్యూ అధికారులు సత్వరమే స్పందించి ప్రభుత్వ భూమిలో కబ్జాలకు పాల్పడిన వారిని గుర్తించి వారికి కౌన్సెలింగ్ చేసి సదరు భూమిని ప్రభుత్వ అవసరాలకు వినియోగించాలని ప్రజలు కోరారు. లేదంటే సదరు భూమిలో ఏదైనా పరిశ్రమ నెలకొల్పితే నిరుద్యోగ యువతకు ఉపాధి దొరికే అవకాశం ఉంటుందని ఆ దిశగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

అమ్మచూపు సజీవం

కోల్‌సిటీ: మరణించినా ఆ అమ్మ చూపు మాత్రం సజీవంగానే ఉంది. నేత్రదానంతో మరో ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించారు. గోదావరిఖని జీఎం కాలనీకి చెందిన బీజేపీ ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్ అత్తమ్మ దావా సీతమ్మ(85) ఆదివారం మృతి చెందారు. సదాశయ ఫౌండేషన్ ప్రతినిధురాలు శశికళ సూచన మేరకు కుటుంబ సభ్యులు నేత్రదానానికి ముందుకు వచ్చారు. ఈ మేరకు నేత్రదాత కుమారుడు వెంకట్రావు, కూతుళ్లు, అల్లుళ్లు శారద–ఎస్.కుమార్, భారతి–జయంతి, మనుమడు కార్తీక్, మనుమరాలు హారిణిని సదాశయ ఫౌండేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, జిల్లా అధ్యక్షుడు రాజమౌళి అభినందించారు. ఫౌండేషన్ ప్రతిధులు అన్నపూర్ణ, చంద్రశేఖర్, చంద్రమౌళి, జ్యోతి, శశికళ, కవిత, శారద, కే.ఎస్.వాసు, నూక రమేశ్, అనంత రాములు, లయన్స్, మగువ క్లబ్ ప్రతినిధులు విజయలక్ష్మి, కళావతి, లక్ష్మీవాణి, సునీత, సానా రామకృష్ణారెడ్డి, నల్లవెల్లి శంకర్ ఉన్నారు.

ఎస్సెస్సీ అంతర్గత మార్కుల పరిశీలన పూర్తి



రికార్డులను పరిశీలిస్తున్న టీం సభ్యులు

సుల్తానాబాద్: పదో తరగతి విద్యార్థుల అంతర్గత మార్కుల (ఫార్మేటివ్ అసెస్‌మెంట్ మార్కుల) పరిశీలన శనివారం ముగిసింది. గతంలో 6 పేపర్లకు పరీక్షలు నిర్వహించారు. 2024 మార్చిలో ఏడు పేపర్లతో పరీక్షలు నిర్వహించనున్నారు. దానికి ముందుగా ప్రతి ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం నియమించిన కమిటీ సభ్యులు విద్యార్థుల రికార్డులను పరిశీలించి అంతర్గత మార్కులు వేశారు. ఆ రిపోర్టులను జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయానికి పంపించనున్నారు. పరీక్ష ఫలితాల్లో వచ్చిన మార్కులకు వీటిని కలిపి ప్రభుత్వం ఫలితాలను ప్రకటించనున్నట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్ ఉన్నత పాఠశాలలను సందర్శించి అందుకు సంబంధించిన పేపర్లను కమిటీ సభ్యులు తనిఖీ చేశారు.

విద్యార్థుల రైటింగ్ బుక్స్ తనిఖీ

జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ, ప్రయివేట్ ఉన్నత పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల రైటింగ్ బుక్స్‌ను టీం సభ్యులు తనిఖీ చేసి నివేదికను ఎంఈవో ద్వారా జిల్లా విద్యాధికారికి పంపించారు. పదో తరగతి విద్యార్థుల అంతర్గత మార్కుల పరిశీలన ముగిసింది. జిల్లాలో ప్రైవేట్‌తో పాటు వివిధ శాఖల పరిధిలోని ఉన్నత పాఠశాలలను సందర్శించి అందుకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. విద్యాశాఖ అధికారులు జిల్లాలో 30 ప్రత్యేక తనిఖీ బృందాలను ఏర్పాటు చేస్తూ ప్రక్రియను పూర్తి చేశారు. అంతర్గత మార్కులను పోర్టల్‌లో నమోదు చేసేందుకు ఉన్నత పాఠశాలలకు ఆదేశాలిస్తూ చర్యలు చేపట్టింది. జిల్లాలో 216 పాఠశాలల నుంచి ఈ ఏడాదిలో 7735 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాసేందుకు సిద్ధమవుతున్నట్లు అధికారులు వెల్లడించారు.

సంక్షిప్త వార్తలు

ఉగాది పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

జ్యోతినగర్: ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మదర్ ఇండియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సౌజన్యంతో, ప్రేమ చారిటబుల్ ట్రస్ట్, పర్ఫెక్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ సంయుక్త నిర్వహణలో జాతీయస్థాయి ఉగాది పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షుడు దాసరి స్వప్న మహేశ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ రంగాల్లో విశిష్ట ప్రతిభ, నైపుణ్యం, కళ, సేవ, వినూత్న కార్యక్రమాలు చేస్తున్న సేవకులను గుర్తించి జాతీయస్థాయి పురస్కారాలను ప్రదానోత్సవం చేయనున్నట్లు చెప్పారు. ఈనెల 20వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

అమరేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్‌గా మణిశర్మ

ధర్మారం: మండలంలోని నందిమేడారం అమరేశ్వరస్వామి ఆలయ కమిటీ నూతన చైర్మన్‌గా మణిశర్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయం ఆవరణలో ఆదివారం కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో నూతన కమిటీని సభ్యులు ఎన్నుకున్నారు. చైర్మన్‌గా మణిశర్మ, ఉపాధ్యక్షులుగా మానుపాటి బాలు, శాకపురం కమలేశ్, ప్రధాన కార్యదర్శిగా తమ్మనవేణి మహేశ్, కార్యదర్శిగా కందుకూరి రాముకుమార్, బొంతల నర్సింగం, బొడ్డు రవి, కాంపెల్లి రాజు, కోశాధికారిగా పంజాల శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులుగా స్థానిక ఎంపీటీసీలు కట్ట సరోజ, మిట్ట తిరుపతి, ఉపసర్పంచ్ కట్ట రమేశ్, సింగిరి రవికుమార్, చిన్న లచ్చయ్య, ముఖ్య సలహాదారుడిగా రాసూరి మల్లారెడ్డి, 18 మంది కార్యవర్గసభ్యులను ఎన్నుకున్నారు.

అంగన్‌వాడీ కేంద్రానికి గ్యాస్ స్టవ్ బహూకరణ

రామగుండం: రామగుండం బీ–థర్మల్ విద్యుత్ కేంద్రం ఉద్యోగి తాటిపెల్లి కృష్ణమూర్తి–పద్మ దంపతుల వివాహ వార్షికోత్సవం పురస్కరించుకొని ఆదివారం తన స్వగ్రామమైన అంతర్గాం మండల పరిధిలోని ముర్మూర్ గ్రామ ఆదర్శ అంగన్‌వాడీ కేంద్రానికి గ్యాస్ స్టవ్ బహూకరించారు. కేంద్రం నిర్వాహకురాలు పెండ్యాల విమలమ్మ, జర్నలిస్టులు కొలిపాక మనోహర్‌రెడ్డి, సందూరి చంద్రమౌళి, దాసరి విష్ణు, పల్లికొండ మధుకర్, తగరం కరుణాకర్, కాసర్ల శంకర్ ఉన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ధర్మారం: మండలంలోని నంది మేడారం గ్రామంలో మాజీ ఎంపీ స్వర్గీయ వెంకటస్వామి కాకా జ్ఞాపకార్థం నిర్వహించిన పార్లమెంట్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ట్రస్టు సభ్యుడు కాడే సూర్యనారాయణ ఆదివారం ప్రారంభించారు.

వైద్య దంపతుల ఆర్థికసాయం



నగదు అందిస్తున్న డాక్టర్లు శ్రీకాంత్‌రెడ్డి, ప్రశాంతి

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని మీర్జంపేట గ్రామానికి చెందిన నిమ్మ రవి(35) ఇటీవల ప్రమాదంలో మృతి చెందాడు. నిరుపేద కుటుంబానికి చెందిన రవి కుటుంబ సభ్యుల ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన వైద్య దంపతులు డాక్టర్ పచ్చిక శ్రీకాంత్ రెడ్డి–డాక్టర్ ప్రశాంతి రూ.50వేలు సాయం అందించి తమ ఉదారతను చాటుకున్నారు. మాజీ సర్పంచు రామిడి సుజాత, మాజీ ఎంపీటీసీ పోచాల సదానందంగౌడ్, నాయకులు రామిడి తిరుపతిరెడ్డి, ఉయ్యాల పోచాలు, శ్రీనివాస్, భాస్కర్, తిప్పని సదయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.